నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
మహబూబ్‌నగర్
నారాయణపేట
శనివారం 16 డిసెంబర్ 2023
SATURDAY, DECEMBER 16, 2023
MAHABUBNAGAR NARAYANPET
పేజీలు PAGES : 8

విదేశాల్లోనే పండే ఆయిల్‌పాం నేడు ఉమ్మడి జిల్లా ముంగిట వాలింది. గత కేసీఆర్ ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో ప్రోత్సాహం అందించడం.. అధికారుల సలహాలు, సూచనలతో రైతులు మొగ్గు చూపారు. దీంతో రోజురోజుకూ సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. వనపర్తి జిల్లాలో ఇప్పటికే 6 టన్నుల దిగుబడి వచ్చింది. శ్రీరంగాపురం మండలం కంబాళాపురంలో రైతు ఆనంద్‌రెడ్డి నాలుగున్నర ఎకరాల్లో తోట సాగు చేయగా.. ఇటీవలే 6 టన్నుల గెలలు వచ్చాయి. దీంతో ఖమ్మం జిల్లాకు చెందిన కంపెనీ యజమానులు ముందుకొచ్చి రైతులకు ట్రాన్స్‌పోర్ట్ సమస్య లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టారు. ప్రస్తుతం టన్నుకు రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకు ధర పలుకుతున్నది. మూడు, నాలుగో ఏటనే పంట చేతికొస్తున్నది. కొన్ని చోట్ల పూత, పిందెలు రాగా.. వచ్చే ఏడాదికి కాపునకు వచ్చే అవకాశం ఉన్నది. దీనికితోడు కొందరు రైతులు తోటలో అంతరపంటగా వేరుశనగను సాగు చేసి లాభాలు పొందుతున్నారు.

– వనపర్తి, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ)





సెంటర్ స్ప్రెడ్‌లో..

# పంట పండింది

## కోత దశకు ఆయిల్‌పాం తోటలు

- మూడేండ్లకే అందివస్తున్న సిరుల పంట
- శ్రీరంగాపూర్ మండలం కంబాళాపురం శివారులో నాలుగెకరాల్లో 6 టన్నుల గెలలు
- కొనుగోలు చేసిన ఖమ్మం జిల్లా కంపెనీ
- టన్నుకు రూ.12 వేల నుంచి రూ.14 వేల ధర
- వనపర్తి జిల్లాలో 4,500 ఎకరాల్లో సాగు
- కేసీఆర్ ప్రభుత్వ ప్రోత్సాహంతో సత్ఫలితాలు



## జూరాలకు నిలిచిన వరద

- ఇన్‌ఫ్లో 48 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 1529 క్యూసెక్కులు
- నెట్టెంపాడు, భీమాకు 1,140 క్యూసెక్కులు విడుదల
- ఆర్డీఎస్‌కు తగ్గుదల.. టీబీ డ్యాంకు స్వల్పంగా..

8

## జేబులో పేలిన సెల్

- గద్వాలలో జియో ఫోన్ బ్లాస్ట్
- తప్పిన ముప్పు

8

## కొత్తకొత్తగా..

- మహబూబ్‌నగర్, వనపర్తి అదనపు కలెక్టర్లుగా శివేందర్ ప్రతాప్, సంచిత్ గంగ్వార్

5

ఎండుమిర్చి సాగంటే గతంలో ఏపీలోని గుంటూరు గుర్తొచ్చేది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలోనూ ఎర్రబంగారం సాగు విస్తీర్ణం పెరిగింది. మార్కెట్‌లో క్వింటాకు రూ.23 వేల నుంచి రూ.25 వేల వరకు ధర లభిస్తున్నది. పెట్టుబడి ఖర్చులన్నీ పోనూ ఎకరాకూ రూ.75 వేల వరకు ఆదాయం సమకూరుతున్నది. దీంతో గతేడాదికంటే ఈ సారి అధికంగా రైతులు పంటను సాగు చేశారు. ధరలు ఆశాజనకంగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– ఊట్కూరు, డిసెంబర్ 15

- ఘాటెక్కిన మిర్చి
- మార్కెట్‌లో క్వింటాకు రూ.25 వేల ధర
- పెట్టుబడి ఖర్చులుపోనూ ఎకరాకూ రూ.75 వేల ఆదాయం
- గతేడాదికంటే అధికంగా సాగు
- ఆశాజనకంగా ధరలు.. సంతోషంలో రైతులు

5

# మిర్చి మిలమిల



అడవి తల్లి ఒడిలో ఆహ్లాదాన్ని అందించేందుకు ఏక్లాస్‌పూర్ ఎకో పార్కు సిద్ధమైంది. నారాయణపేట మండలంలోని అటవీ ప్రాంతంలో రూ.2 కోట్ల వ్యయంతో కను'బొమ్మలు' మెరిసేలా.. 200 ఎకరాల 'ఆనంద'వనంలో సుందరంగా నిర్మించారు. వాటర్ కన్జర్వేషన్, అవెన్యూ ప్లాంటేషన్, థీమ్, రాశి పార్కులు సందర్శకులకు కనువిందు చేసేందుకు సిద్ధమయ్యాయి. ప్రకృతి అందాలను ఆస్వాదించి కుటుంబ సభ్యులు, స్నేహితులతో కాసేపు సరదాగా గడిపేలా తీర్చిదిద్దారు.

– నారాయణపేట, డిసెంబర్ 15

5



ఏక్లాస్‌పూర్‌లోని ఎకో పార్కు

## అడవి ఒడిలో ఆహ్లాదం

- కనువిందు చేస్తున్న ఏక్లాస్‌పూర్ పార్కు
- రూ.2 కోట్లతో కను'బొమ్మలు' మెరిసేలా పనులు
- 200 ఎకరాల ఆ'నందనవనం'లో ఏర్పాటు
- పర్యాటకులను ఆకర్షించేలా కట్టడాలు